


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 31 జనవరి 2025 | 11 పేజీలు


### కాంగ్రెస్ఎమ్మెల్సీ అభ్యర్థిని

# రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తాం

**- సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోటీ చేయనని ఏఐసిసికి తెలిపారని స్పష్టీకరణ**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్ దేనని..రెండు మూడు రోజుల్లో ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటిస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కరీంనగర్ లో గురువారం మంత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోటీ చేయనని చెప్పడంతో కొత్త అభ్యర్థి ఎంపిక చేసే పనిలో ఏఐసిసి ఉందని స్పష్టం చేశారు.. పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు పెంచాలనే లక్ష్యంతో దావోస్ వెళ్ళి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. హైదరాబాద్ కు దీటుగా ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి పట్టణాల్లో కూడా పెట్టుబడుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. అందులో భాగంగానే గతేడాది తెలంగాణ లో మొదటి సారి ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చామని, దేశంలో ఈ పాలసీ ప్రొడక్టివిటీ ఉన్న పాలసీగా పేరొందిందని తెలిపారు. రైతులకి ఉపయోగపడే విధంగా ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు (మిగతా 2లో)

# కరీంనగర్‌లో స్వచ్ఛత కార్యక్రమాలు అభినందనీయం

**- యూనిసెఫ్ ఢిల్లీ బృందం ప్రశంస**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాల ప్రగతి అభినందనీయమని యూనిసెఫ్ ఢిల్లీ బృందం ప్రశంసించింది. యూనిసెఫ్ సహకారంతో జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాల ప్రగతిని పరిశీలించేందుకు ఢిల్లీ, రాష్ట్ర ప్రతినిధుల బృందం గురువారం జిల్లాను సందర్శించింది. ముందుగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో యునిసెఫ్ ఢిల్లీ ప్రతినిధులు పౌలేజి వర్క్ నే, మనీష్ వసూజలతో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సమావేశమయ్యారు. జిల్లాలో చేపట్టిన పలు స్వచ్ఛతా కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యునిసెఎఫ్ సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్లుగా జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. యూనిసెఫ్ అందిస్తున్న సాంకేతిక సహకారాన్ని వినియోగించుకుని (మిగతా 2లో)






# రాబోయే వేసవిలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహణ
- టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4007 ఏర్పాటు
- త్రాగు నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



# రెండవ రోజూ ఉత్కంఠగా సాగుతున్న పోలీసు క్రీడా పోటీలు

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచి వాటర్ స్పోర్ట్స్
- తిలకించిన ఐజీపీ స్పోర్ట్స్ రమేష్ రెడ్డి , సీపీ అభిషేక్ మొహంతి

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు అట్టహాసంగా ప్రారంభమయిన మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడాపోటీలు ఎంతో ఉత్కంఠగా , ఉత్సాహం గా కొనసాగుతున్నాయి. క్రీడాకారులు వారి వారి క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారు.






# కరీంనగర్‌లో స్వచ్ఛత కార్యక్రమాలు అభినందనీయం

(మొదటి పేజి తరువాయి)

జిల్లాలోని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో సౌకర్యాలు సమకూర్చామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున స్వచ్ఛతా హి సేవ, పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలోని పంచాయతీల నిధుల నుంచి ప్రీమియం చెల్లిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన కింద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 6వేల మందికి ఆరోగ్య కార్డులు అందించినట్లు వివరించారు. కొంతమంది కార్మికులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని పేర్కొన్నారు. పరిశుభ్రత గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. యునిసెఫ్ క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని, శుభ్రమైన తాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య మహిళ ద్వారా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు వివరించారు. మహిళా సమస్యల పరిష్కారానికి, అవగాహనకు శుక్రవారం సభ నిర్వహిస్తున్నామన్నారు. సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించి సేంద్రియ ఎరువు తయారు




చేస్తూ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకుంటున్నామన్నారు.

**- వెలిచాల గ్రామాన్ని సందర్శించిన యూనిసెఫ్ బృందం**

జిల్లాలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించేందుకు యూనిసెఫ్ ఢిల్లీ బృందం గంగాధర మండలం వెలిచాల గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విటమిన్ గార్డెన్ ను, పాఠశాల విద్యార్థులు అవలంబిస్తున్న హ్యాండ్ వాష్ పద్ధతిని గమనించారు. అంగన్వాడి కేంద్రాన్ని, గ్రామపంచాయతీని, సామూహిక ఇంకుడు గుంతలు పరిశీలించారు. గర్భిణీ బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అందజేసిన రక్షణ కవచాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రతినిధి పౌలేజీ వర్క్ నే మాట్లాడుతూ వెలిచాల గ్రామం చాలా శుభ్రంగా ఉందని అన్నారు. గ్రామాన్ని సందర్శించడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, గ్రామస్తులకు, పారిశుద్ధ్య కార్మికులకు సౌకర్యాలు కల్పిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ కార్డులు అందించే విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో కూడా అమలయ్యేలా చూస్తామన్నారు. జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలను తాము పర్యటించే ప్రాంతాల్లో అధికారులకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు యూనిసెఫ్ సభ్యులు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, యూనిసెఫ్ హైదరాబాద్ ప్రతినిధులు, వెంకటేష్, ప్రభాత్, ఫణీంద్ర, డిఆర్డిఓ శ్రీధర్, డిడబ్ల్యుఓ సబిత, బిసి అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, యునిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే వేసవిలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**-ఫిబ్రవరి 1 నుంచి ఫీబ్రవరి 10 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహణ**

**-టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4007 ఏర్పాటు**

**-త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరిగే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే అందించాలని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు సంబంధించి మిడ్ మానేర్, అప్పర్ మానేర్ నుంచి త్రాగు నీరు వేములవాడ లోని గుర్రంవాని పల్లి 120 ఎం.ఎల్.డి, గంభీరావు పేట్ మండలంలోని కోలమడ్డి 7 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి 300 ఆవాసాలకు నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 11 ఆవాసాలలో నీటి లీకేజిలు, రైల్వే, రోడ్లు భవనాల శాఖ వల్ల మరమ్మత్తు గురయ్యాయని , వీటి పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి త్రాగు నీటి సరఫరా సమస్యలను గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి ఆవాసాలకు బల్క్ వాటర్ సప్లై సక్రమంగా జరుగుతుందా, ఇంట్రా పైప్ లైన్ల ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందుతుందో లేదో స్పెషల్ డ్రైవ్ లో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ కోసం ప్రతి మండలంలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఇంజనీరింగ్ అధికారులు ప్రతి ఆవాసాని కి వెళ్లి త్రాగునీటి సరఫరాను పరిశీలించాలని కోరారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ స్థానికంగా ఇతర నేటి సరఫరా సోర్స్ లను గుర్తించాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ వేరే మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు అవకాశం ఉందో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీలను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4007 ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇన్చార్జి డిపిఓ శేషాద్రి మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి మిషన్ భగీరథ గ్రిడ్ డి ఈ రాము ,ఎంపీడీవోలు, ఏ.ఈలు ఎంపీఓలు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఐటి రంగ అభివృద్ధికి యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు

**- రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**- కరీంనగర్ ఐటి టవర్‌లో టెక్ జెనీ సర్వీసెస్ ఐటి సెంటర్‌ను ప్రారంభించిన రాష్ట్రమంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణలో ఐటి రంగ అభివృద్ధికి యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేశామని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా తెలంగాణ నిలువాలని కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కరీంనగర్ లో టెక్ జెనీ సర్వీసెస్ ప్రైవేట్ ఐటి సెంటర్ ను ప్రారంభించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి ఉన్న నేపథ్యంలో ఐటి టవర్ లో కాకుండా ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సాఫ్ట్ వేర్ కంపెనీని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి టెక్ జెనీ సర్వీసెస్ సంస్థ సిఈవో కొండ శ్యాంసుందర్, మేనేజర్ సాయి పాల్గొని ఉద్యోగాల కల్పన కు ఉపయోగపడే యాప్ ను లాంచ్ చేశారు. కరీంనగర్ లో ఫిబ్రవరి ఫస్ట్ కు టెక్ మహీంద్రా, ఐ ప్యాక్ మార్కెటింగ్ ను ప్రారంభిస్తుందని తెలిపారు. ఐటి రంగంలో హైదరాబాద్ ఎంత ప్రాధాన్యత ఇస్తామో కరీంనగర్ కు అంతే ప్రాధాన్యత ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ముందుకు పోతుందని, చరిత్రలో నిలిచిపోయేలా దావోస్ నుంచి పెట్టుబడులు తీసుకువస్తే విమర్శించే నీచ పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి బడ్జెట్ పెడితే రాజకీయంగా అడ్డుకోవాలని చూశారని అలాంటి వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలని కోరారు. చదువుకునే విద్యార్థులకు సరైన నైపుణ్యం అందించలేక పోతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. టెక్ మహేంద్రా ఐబిఎం లాంటి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా టెక్ జెనీ లాంటి సంస్థ రావడం అభినందనీయమన్నారు. హార్ట్ కోర్ ఐటి సంస్థలతోపాటు ఏఐకి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం లక్ష్యం ఒక్కటే... ఎవరు ఏమనుకున్నా అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ప్రవాస భారతీయులు స్వంత గడ్డపై ఐటి సంస్థలు పెట్టేందుకు ముందుకు రావాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

## రెండవ రోజూ ఉత్కంఠగా సాగుతున్న పోలీసు క్రీడా పోటీలు

(మొదటి పేజి తరువాయి)

తిలకించిన ఐజీపీ స్పోర్ట్స్ రమేష్ రెడ్డి , సీపీ అభిషేక్ మొహంతి గురువారంనాడు జరిగిన క్రీడంశాలు బాక్సింగ్ , కరాటే , 10 కి మీ క్రాస్ కంట్రీ , టేబుల్ టెన్నిస్ , ఇండియన్ మేడ్ సైకిల్ రోడ్ రేస్ విత్ అవుట్ గేర్ 40 కి.మీ. పురుషులు విభాగం, ఇండియన్ మేడ్ సైకిల్ రోడ్ రేస్ విత్ గేర్40 కి.మీ. పురుషులు విభాగం, ఆర్చరీ 50 మీటర్లు, 70 మీటర్లు విభాగం పురుషులు , స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీ స్టైల్ , స్విమ్మింగ్ 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ , స్విమ్మింగ్ 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్ , పురుషుల యోగ 18-28 సంవత్సరాల విభాగం, 28 - 35 సంవత్సరాల విభాగం, 35 - 45 సంవత్సరాల విభాగం, 45 - 55 సంవత్సరాల విభాగాల్లో క్రీడలు జరిగాయి. ఈ రోజు జరిగిన క్రీడాంశాలలో మొత్తంగా వివిధ విభాగాల్లో పాల్గొన్న పలుజోన్ ల క్రీడాకారులకుగాను 31 బంగారు , 28 వెండి , 33 కాంస్యమొత్తంగా 92 మెడల్స్ గెలుచుకోగా వాటిని గురువారంనాడు నిర్వహించిన మెడల్ సెర్మనీ కార్యక్రమంలో విజేతలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్టీజోన్ -%×% ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ మరియు బజాజ్ ఎలక్ట్రానిక్స్ కేటగిరీ హెడ్ ఎం.డి. రమీజ్ హాజరై విజేతలకు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు.

## కాంగ్రెస్‌ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తాం

(మొదటి పేజి తరువాయి)

తీసుకొస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో మినీ msmeపరిశ్రమల్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బిలియన్ ల పెట్టుబడితోనే పెట్టుబడులు వస్తాయన్న పరిస్థితుల్లో డీప్ సీక్ చర్చ సంచలనంగా ముందుకు వచ్చిందన్నారు. తక్కువ పెట్టుబడి తో డీప్ సీక్ లాంటి ప్రాడక్ట్ తీసుకు రావొచ్చన్నారు. మనదేశం ఉన్న మేధ శక్తి ఎక్కడ లేదని, డీప్ సీక్ లాంటి ప్రాడక్ట్ ప్రోత్సాహం అందిస్తామన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ల పున ప్రారంభం త్వరలోనే జరుగుతాయని చెప్పారు. 2025 డిసెంబర్ టార్గెట్ గా పెట్టుకుని ప్రణాళికలు చేస్తున్నామని, అంతకంటే ముందే సీజన్ ఆరంభానికి ముందే పునః ప్రారంభం చేయాలనే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో షుగర్ ఫ్యాక్టరీల రీ ఓపెన్ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



నూతన ఎంపిడిఓ కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్ సమీపంలోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి ఆర్టిసి బస్సు డిపో కు ఎంపీడీవో కార్యాలయ భూమి ని అప్పగించినందున, ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డు లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు. నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్ ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పి సీఈఓ నరేందర్,ఎంపీడీవో శ్రీనివాస్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్(రెవెన్యూ), జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## - బీఆరెస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహంకు వినతి

**సూర్య వేములవాడ**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని గాంధీనగర్లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన పేరుకే పరితమైందని, ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆబద్దాలతో అధికారం లోకి వచ్చి 420 రోజులైంది కానీ 4 పథకాలు కూడా అమలు కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటి సంపూర్ణంగా అమలు చేయలేదని విజయ్ అన్నారు. అలాగే రైతులకు రైతు భరోసా 15000లు ఇస్తామని 120000లు ఇస్తామని చెప్పడమే కానీ కానీసం ఆ 6000లు కూడా ఇవ్వకుండా రైతులని



ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు.మొన్నటికి మొన్న 4 గ్యారంటీల ఆమలు ఆనీ లిస్ట్ లో పేర్లు చెప్పి రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా ఆంటూ ప్రజలను గారడి చేశారే తప్ప ఏక్కడ వాటిని ఆమలు చేయలేదన్నారు.దరఖాస్తుల పేరిటా ప్రజలను ఆశల పల్లకీలో ఉంచి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారనీ ఆన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పథకం అమలు చేయకుండా,ప్రాజెక్టులు కట్టకుండా ఈ 14 నెలల వ్యవధిలోనే ఓక లక్ష 40,000 కోట్ల అప్పు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కెసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చెపుతున్నారని ఆనవాళ్లు ఆంటే రైతు బంధు, రుణమాఫి, 24 గంటల కరెంటు, దళితబంధు,బిసి బంధు కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలను ప్రజలకు ఆంధించకుండా చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో గ్రామ ఫంచీయితి, ఏంపిటిసి, జెడిపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరాల శేఖర్, గోలి మహేష్,జోగిని శంకర్,బత్తుల దేవరాజు, కొండ కనకయ్య,మిర్యాల సంతోష్, గజ్జెల రమేష్, సంతోష్ యాదవ్, సయ్యద్ ఉమర్, మంతె సందీప్, రవిచంద్ర, హరిష్, రాకేష్, సాయిక్రిష్ణ, దేవరాజ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు

**- ఏఎన్ఎం వసంత**

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామ పంచాయతీ వద్ద కుష్టి వ్యాధి నిర్మూనలలో భాగంగా ఏఎన్ఎం వసంత ఆధ్వర్యం లో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి అవగాహన ప్రచారములో చేయాల్సిన వాగ్దాన ము. నా కుటుంబములో లేదా పోరుగువారిలో సమాజములో ఎవరికైనా చర్మము పై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటి పై నొప్పి కలిగించినప్పుడు నొప్పి. తెలియకపోయినట్లయితే లేదా కుష్టు వ్యాధి కారణముగా కనిపించే అంగ వైకల్యము ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహిస్తానని మరియు వారి నివాసానికి సమీపములో ఉన్న ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచిస్తానని అలాగే నా సొంతకుటుంబ సభ్యులాగా భావించి వారికి నేను ప్రేమతో చికిత్స చేస్తానని ఎవిధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను, కుష్టువ్యాది పూర్తిగా నయమవుతుంది. సత్వర చికిత్స వలన అంగ వైకల్యాలను నివారించవచ్చు. కుష్టువ్యాది సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు. కుష్టువ్యాదికి సంబందించిన ఈలాంటి సందేశాలాను సమాజములో వ్యాప్తి చేస్తాను. మహాత్మ గాంధీ కలలు కన్న విదముగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారత దేశ నిర్మాణములో అందరి తో కలిసి కృషి చేస్తానని మహాత్మ గాంధీ వర్ధంతి రోజు కార్యక్రమములో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను అని కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సుమలత, అంగన్వాడీ టీచర్ రాజమణి, ఆశా వర్కర్లు సునీత, అనసూర్య, సిబ్బంది చెలిమెల్ల బాబు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలయ్యేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజన్న,మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హా మీలు అధికారంలోకి వచ్చి 420 రోజులు వచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలు మోసం చేసిందని,రైతులకు రెండు లక్షల రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని,రైతు భరోసా ఒకసారి ఎగ్గొట్టి,ఈసారి పంటకాలం పూర్తవుతున్న కేవలం మండలానికి ఒక ఊరికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని,బోనస్ మాటలు బోగస్ అయ్యాయని, గురుకులాల్లో విద్యార్థులకు తిండి కూడా నాణ్యమైనది అందించడం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అంకారపు రవీందర్,ఏసిరెడ్డి రాంరెడ్డి, గనప శివజ్యోతి,గనప మదన్,సత్యనారాయణ రెడ్డి,బండి జగన్,అవదూత మహెందర్,ముత్యంరెడ్డి,భానుమూర్తి,అనిల్, కరుణాకర్,కందుకూరి రామా గౌడ్,అమర్ రావు,గుండు ప్రెమ్ కుమార్,నవీన్ రెడ్డి, కొమురయ్య,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ ఆధ్వర్యంలో సత్తవ్వ, రమేష్,శ్రీధర్ గౌడ్,మనెమ్మ,పోచవ్వలకు నాయకులు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,పెద్దూరు తిరుపతి, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మోర రాజు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్,మోర లక్ష్మీ రాజం,జిల్లా ఫిషరీస్ జిల్లా కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,మచ్చ శ్రీనివాస్,సుద్దాల శ్రీనివాస్,రెడ్డి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతిపై అనుమానాస్పద కేసు నమోదు

**సూర్య వేములవాడ**



వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వెనకాల గల కల్లు కాంపౌండ్ వద్ద సిద్దిపేటకు చెందిన సారుగు రఘు మృతిపై భార్య అమూల్య దరఖాస్తు మేరకుఅనుమానాస్పద కేసు నమోదు నమోదు చేసినట్లు సీఐ వీరప్రసాద్ తెలిపారు. అమూల్య తన భర్త సారుగు రఘుతో వ్యక్తిగత గొడవలు కారణంగా అమ్మగారి ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో భర్త సారుగు రఘుమృతి విషయాన్ని తెలుసుకున్న అతడి భార్య కుటుంబ సభ్యులతో పాటు వేములవాడ ప్రభుత్వాసుపత్రి వచ్చి చూడగా, మృతి చెందిన వ్యక్తి తన భర్త అని నిర్ధారించుకొని, భర్త శివంపై చిన్నచిన్న గీకుడు గాయాలు ఉండడంతో బుధవారం గల్లీకి చెందిన విక్రాంత్ అనే వ్యక్తితో బయటకి వెల్దామని తీసుకెళ్లాడని తెలిపింది. తన భర్త మరణంపై అనుమానం ఉందని దరఖాస్తు ఇవ్వగా, అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## త్వరగా పనులు పూర్తి చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురు వారం కొబ్బరి కాయ కొట్టి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. త్వరగా పనులు ప్రారంభించి భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## గొయ్యిని ఇలానే వదిలేస్తారా...?

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని పాత శ్రీరామ కాలేజీ ముందు కొత్త బస్టాండు వైపు వెళ్లే మార్గంలో మూల మలుపు వద్ద గొయ్యి ప్రమాదకరంగా ఉంది. ప్రతినిత్యం ఈ రోడ్డు మార్గం గుండా వాహనాల రాకపోకల రద్దీ అధికంగా ఉంటుంది. మురికి కాలువ డ్రైనేజీ పైకప్పు పై గొయ్యి ఏర్పడి చాలా రోజులు అవుతున్న పట్టించుకునే నాధుడు లేకపోవడంతో వాహనా దారులు ప్రమాదానికి గురవుతున్నారు. ఈ గొయ్యి మూలమలుపు వద్ద ఉండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్లుగా ఈ గొయ్యి అలాగే వదిలేయడం, కనీసం హెచ్చరిక బోర్డు ఏర్పాటు కూడా లేదు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.

## స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళి

**- మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం స్వాతంత్ర్య సమర యోధులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల ఉన్నతాధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం వారు పోరాడిన తీరు, సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్‌కు సన్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావు పేట గీతా పారిశ్రామిక సహకార సంఘం నెంబర్ (1) సొసైటీ ఆధ్వర్యంలో గురువారం మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు తెలుగు వెలుగు నంది అవార్డు గ్రహీత సామజిక సేవ కార్యకర్త మల్లుగారి నర్సయ్య గౌడ్‌కు ఆత్మీయ సన్మానం. మా అభాగ్యుల వృద్ధుల ఆశ్రమంలో నర్సయ్య గౌడ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆంజనేయ స్వామి ఆలయ ఘటనపై విచారణ చేపట్టాలి

**- శివదిక్ష సేవా సమితి**

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ముస్లిం వ్యక్తి చర్యలను శివదిక్ష సేవా సమితి ఖండించారు. ఈ సందర్భంగా సత్రం కోశాధికారి రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ ముస్లిం, క్రిస్టియన్ మత సమరస్యం లేకుండా ఉంటున్న భారత దేశంలో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు. ఇటీవల ముత్యాలమ్మ గుడి, తంగళ్లపల్లి రాముల వారి విగ్రహం ధ్వంసం లాంటి ఘటనలలో నిందితులను మతి స్థిమితం లేదని నిర్ధారిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని మండిపడ్డారు. వెంటనే హనుమాన్ ఆలయ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇలాంటి దుశ్చర్యల తో హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని, మరోసారి ఇలాంటివి పున రావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్రం ఇంచార్జి గుంటి కనుకయ్య,సత్రం అధ్యక్షులు చేపూరి రవీందర్, ఉపాధ్యక్షులు గురు స్వాములు, ఉప్పుల శ్రీనివాస్, బండ చందు, విశాలస్వామి, బుర్ర మనీష్ స్వామి, బాలు ఉన్నారు.

# హామీలను నెరవేర్చని 420 ప్రభుత్వం

## - రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్థ పాలన - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

సూర్య మెట్‌పల్లి

రాష్ట్ర ప్రజలకు 420 హామీలను ఇచ్చి 420 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వాటిని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనను కొనసాగిస్తూ 420ల మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక 420 అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ 420 హామీల కాపీలతో పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నుండి సాయి కృష్ణ థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరిపించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీని గతంలోనే తీసివేయాలని గాంధీజీ చెప్పారని కాంగ్రెస్ పార్టీ



అసమర్థ పార్టీ అని గాంధీజీకి ఆనాడే తెలుసునని, కాంగ్రెస్ పార్టీ ఇంకా కొనసాగుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని, అధికారంలోకి రాకముందు 420 హామీలను ఇచ్చారని అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చింది లేదని అన్నారు. రైతు రుణమాఫీ, ఆసరా పెన్షన్లు, రైతు బంధు, రేషన్ కార్డులు ఇలా ఏ ఒక్క హామీ నెరవేరలేదని వర్షాకాలం రైతుబంధు ఇవ్వలేదని, ఇప్పుడు రైతుబంధు జనవరి 26 అర్ధరాత్రి టంగుటంగు మని అకౌంట్లో పడతాయని చెప్పారని ఏ ఒక్కరికి రైతుబంధు పడలేదని, ఇప్పుడు మాట మార్చి మార్చి 31 అంటున్నారని అన్నారు. ప్రజా పాలన పేరిట గ్రామ సభలు పెడుతూ గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తున్నారని. గ్రామ సభలతో ఏ ఒక్కరికి లబ్ధి చేకూరాలేదని ఆడంబరాలకు తప్ప ఎందుకు పనికిరాకుండా పోయిందన్నారు. హామీలను నెరవేర్చుతున్నామంటూ ప్రజలను పిచ్చోళ్లను చేయడం తప్ప కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేసింది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా కాంగ్రెస్ పార్టీకి మంచి మనసును కలిగించాలని మహాత్మా గాంధీని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీడీ పరిశ్రమపై జీఎస్టీని రద్దుచేసి కార్మికుల ఉపాధిని కాపాడాలి

## - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలరాజు, సుతారి రాములు

సూర్య-కోరుట్ల

దేశంలోని 14 రాష్ట్రాలలో బీడీ కార్మికులు ఉపాధి పొందుతు ప్రభుత్వాలకు అనేక రకాల పన్నులు చెల్లిస్తున్న బీడీ పరిశ్రమపై జీఎస్టీని రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు సుతారి రాములు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు కోరుట్ల పట్టణంలోని పద్మశాలి సంఘ భవన్‌లో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీడీ కార్మికుల వేతనాలు తక్కువ చెల్లిస్తున్న రాష్ట్రాలకు ఈ బీడీ పరిశ్రమలు తరలిపోకుండా దేశంలో ఒకే రకమైన వేతనాలు ఇవ్వాలన్నారు. బీడీ పరిశ్రమపై ఒక పైసా బడ్జెట్ కేటాయించని కేంద్ర ప్రభుత్వం ఈ బీడీ పరిశ్రమపై జీఎస్టీని పెంచే విధానం వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈపీఎఫ్ సంస్థలో బీడీ కార్మికులకు కనీస పెన్షన్ కేవలం 1000 రూపాయల లోపే ఉందని దానిని 5000 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి పెంచాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి



నిర్మల సీతారాములు జాతీయ కార్మిక సంఘం నేతలు కలిసి సూచించాయన్నారు. లేనియెడల ఈ బడ్జెట్ సమావేశాలలో చలో ఢిల్లీ పార్లమెంట్ నిర్వహిస్తామని అందుకై కార్మికులు సమాయత్తం చేస్తామని ఈ మహాసభలలో తీర్మానం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన బీడీ కార్మికులకు ఇండ్లు కట్టించి వాళ్ళన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రిని ప్రతి జిల్లాలలో ఏర్పాటు చేయాలన్నారు. బీడీ కార్మికులకు బ్యాంకు ఖాతాలో కూలి డబ్బులు వేయకుండా కంపెనీ ద్వారా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన స్థలమున్న వారు ఇల్లు నిర్మించుకొనుటకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. చేయూత పథకం కింద కార్మికులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచుతానన్న హామీని నెరవేర్చాలని లేకుంటే స్థానిక సంస్థ ఎన్నికలలో కార్మికులు తగిన రీతిలో ఓటు ద్వారా బుద్ధి చెప్తారు అన్నారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ నిజాంబాద్, హనుమకొండ, సిద్దిపేట, ఆదిలాబాద్ ఉమ్మడి ఐదు జిల్లాల నుండి కార్మిక నేతలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ విలాస్,టీ సమ్మయ్య, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నేతలు ఎండి ముక్రం, బి గోవర్ధన్, కడారి రాములు,ఎండి మౌలానా, చెన్న విశ్వనాథం, మునుగురి హనుమంతు, తోట బిక్షపతి, కొక్కుల శాంత, ఎండి ఉస్మాన్,రాధా, కెవి అనసూయ,కే గోదావరి,ఆదే రంగారెడ్డి,అయ్యవారి లక్ష్మణ్, ఏ భూమేష్,కిరణ్, ఏ వేణు, అందే వంశీకృష్ణ, సాంబార్ మహేష్,సదానందం గౌడ్,బి జ్యోతి, వెన్న మహేష్,ఎండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

సూర్య-కోరుట్ల



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల శాస్త్రవేత్తల బృందం కోరుట్ల మండలలోని ఎకి న్నూర్ సంగెం గ్రామంలో రైతులు సాగుచేస్తున్న పంటలను గురువా రం పరిశీలించారు. క్షేత్ర సందర్శ నలో భాగంగా రైతులు సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించడం జరి గింది. వరిలో మొగి పురుగు నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ ఎకరానికి 400గ్రాములు అగ్గి తెగులు నివారణకు ఇసాప్రోథియోలిన్ 300 మిల్లీ లీటరు 180 నుండి 200లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. సిఫారసు చేసిన నత్రజని ఎరువులను సమపాళ్ళలోమూడు దఫాలుగా వేసుకోవాలి. వరిలో జింక్ లోపానికి 2 గ్రా. జింక్ సల్ఫేట్/లినీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. అదే విధంగా సల్ఫైడ్ దుష్ప్రభవాన్ని తగ్గించడానికి మొక్క వేర్లకు గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి మళ్ళీ నీరు అందివ్వాలి. అదేవిధంగా కాంప్లెక్స్, అమ్మోనియం సల్ఫేట్ లాంటి ఎరువులను వాడకూ డదు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.బి. శ్రీనివాస్, డా. బలరాం, డా. పి. రవి,ఆర్. నాగమణి మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఏ ఈ ఓ నరేష్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సన్మానం

సూర్య మెట్‌పల్లి

గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా




కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీకర్ గౌడ్, ధోనికేల నవీన్, సుంకేటి విజయ్, జుంగుల అనిల్ గౌడ్, బొడ్ల నరేష్, కుడుకల రఘు, కలికోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారు ఫైర్ అయ్యిండు

### - అధికారులు స్పందించారు - స్టేడియాన్ని శుభ్రపరిచారు

సూర్య మెట్‌పల్లి



కలెక్టర్ సారు వచ్చి ఫైర్ అయ్యిండు...మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్య పనులు నిర్వహించారు.అప్పటివరకు చెత్త చెదరంతో ఉన్న ప్రదేశం చెత్త తొలిగిపోయి శుభ్రంగా మారిపోయింది. వివరాల్లోకి వెళితే బుధవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేడియానికి వచ్చిన కలెక్టర్ కు స్టేడియంలో అసంపూర్తిగా నిర్మించిన నూతన గదులు చెత్తాచెదారంతో నిండిపోయి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారినట్లు కనిపించడంతో మున్సిపల్ కమిషనర్ మోహన్, డిఈ నాగేశ్వరరావు లపై కలెక్టర్ ఫైర్ అయ్యారు. దీంతో మున్సిపల్ అధికారులు గురువారం దిద్దుబాటు చర్యలు చేపట్టి అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గదుల చుట్టూ, గదులలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తాచెదారం తొలగించి శుభ్రపరిచారు ఇదిలా ఉంటే స్టేడియం కు వచ్చే జనం కలెక్టర్ సారు వస్తేనే మున్సిపల్ అధికారులలో చలనం వచ్చిందని సారు ప్రతిరోజు పట్టణానికి వస్తే మున్సిపల్ అధికారులు పనులు మంచిగా చేస్తారని పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని మాట్లాడుకోవడం కోసమెరుపు.

## అనుమతి లేకుండా నిర్మించిన చర్చ్ తొలగించాలి

### - తహసీల్దార్‌కు హిందూ సంఘాల నాయకుల ఫిర్యాదు

సూర్య జగిత్యాల



జగిత్యాల రూరల్ మండలం ధర్మారంలో సర్వేనెంబర్ 241లొ గల భూమిలో అక్రమంగా చర్చి నిర్మించి అందులో ప్రతిరోజు ప్రార్థనలు చేస్తూ అన్య మత ప్రచారం చేస్తూ అక్కడున్న ప్రజలకి మతమార్పిడిలు చేస్తున్నారని జగిత్యాల రూరల్ తహసిల్దార్‌కి హిందూ సంఘాల నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. అట్టి చర్చిని తొలగించాలని ఫిర్యాదు పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, సహ కార్యదర్శి గాజోజు సంతోష్, హిందూ వాహిని రాష్ట్ర సంపర్క ప్రముక్ వేముల సంతోష్, ఇటునేని రమేష్, రాగిల్ల సత్యనారాయణ, గంగాధర్, రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు

సూర్య గొల్లపల్లి



గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం కాంగ్రెస్ మోసపూరిత హామీలకు నిరసన గా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోస్కుల జలంధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకునీ ఇప్పటికీ కనీసం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. హామీల హామలులో విఫలమైన అసమర్థ కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలు నెరవేర్చే బుద్ధి రావాలని రాఘవపట్నంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,సింగల్ విండో అధ్యక్షుడు మాధవరావు, మాజీ అధ్యక్షుడు బొల్లం రమేష్,మాజీ సర్పంచులు రాగం శంకరయ్య, నల్ల శ్యామ్, బలభక్తుల కిషన్, గోలి గంగారెడ్డి, రాజు కుమార్, కచ్చు కొమురయ్య, సిద్దెంకీ మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, కూన రాజేందర్,ఒడ్నాల అంజన్న, పుట్టపాక సత్యం,ఎడమల మల్లారెడ్డి,తోట్ల లక్ష్మి రాజం, కడమండ వెంకటి, వీరస్వామి, మ్యదరి రమేష్,కలకోట సత్యం, కాసాని గంగాధర్, బూస లింగయ్య, శ్రీపతుల శంకరయ్య, సిరవేని రవి, మతలపురం సాయిలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 31 జనవరి 2025



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ అన్నారు. గురువారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా తయారు చేసిన, అమ్మిన కేసులు నమోదు చేస్తామని, గుడుంబా తయారీకి వ్యర్థ పదార్థాలతో కుళ్లిపోయిన వాటితో గుడుంబా తయారు చేస్తారని అది తాగడం మూలంగా అనారోగ్యాల బారిన పడతారన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే వారిని సెల్ఫోన్లో బంధించి, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు చేసే వ్యక్తులు ముందుగా గ్రామంలోకి వచ్చి రేక్కీ నిర్వహిస్తారని ఆ తర్వాతనే దొంగతనాలు చేయడానికి వస్తారని వారిని ఫోటోలు తీయడం వల్ల వారు ఊరిలోకి రావడానికి జంకుతారన్నారు. దొంగలను పట్టించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామస్తుల సహకారంతో గ్రామాల్లో, అదేవిధంగా దుకాణ యజమానులు వారి షాపుల ముందు తప్పనిసరి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తీసుకోవాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని అలాగే మైనర్ పిల్లలు ట్రాక్టర్లు నడిపితే కేసులు నమోదు చేస్తామని, వారు చేసే ప్రమాదాలకు తల్లిదండ్రులే బాధ్యులవుతారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్, వాహనం యొక్క కాగితాలు తప్పనిసరిగా వెంబడి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ, మీరు లాటరీ గెలిచారని, ఓటీపీ అడిగిన ఎవరికి చెప్పవద్దని, ఫోన్ నెంబర్ కు లింకు పంపి ఓపెన్ చేయండి అని చెప్పినా చేయవద్దని, నమ్మి చేస్తే ఎకౌంట్లో డబ్బులు మాయమవుతాయన్నారు. కొత్త నెంబర్ నుండి ఎకౌంట్లోకి ఫోన్ పే ద్వారా డబ్బులు వస్తే ముందు తప్పు నెంబరు కొట్టి, తరువాత అసలు నెంబర్ ద్వారా చెక్ చేసుకోవాలన్నారు. ఎకౌంట్లో ఉన్న డబ్బులు ఒకవేళ పోతే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. అలాగే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో గొడవలు పడినా, డబ్బులు పంచినా కేసులు నమోదు చేస్తామన్నారు. ముఖ్యంగా యువత నేరాలకు దూరంగా ఉండాలన్నారు. పోలీసులు నిరంతరం ప్రజల శ్రేయస్సోసమే పనిచేస్తారని, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# "ఇంటర్మీడియట్"లో కొత్త పద్ధతులు వద్దు పాత పద్ధతులే ముద్దు!!

**- "ప్రాక్టికల్ ల్యాబ్"లో సీసీ కెమెరాలు అవసరమా? - ప్రైవేటు కళాశాలలపై ప్రభుత్వ అధికారుల హరాస్మెంట్**

**- టీపిజేఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ నాగండ్ల రవికుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో కొత్త పద్ధతులు వద్దు పాత పద్ధతులే ముద్దని పిజేఎంఏ (తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్) ఉపాధ్యక్షులు డాక్టర్ నాగండ్ల రవికుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో ఏర్పా టుచేసిన సమావేశంలో ఉపాధ్యక్షులు రవికుమార్ మాట్లాడారు. "ప్రాక్టికల్స్ ల్యాబ్"లో సీసీ కెమెరాలు అవసరమా అని ప్రశ్నించారు. ప్రైవేటు కళాశా లలపై ప్రభుత్వ అధికారుల హరాస్మెంట్ కొనసాగుతున్నదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ఒరవడి పేరిట ప్రైవేటు కళాశాలల యాజమాన్యా లకు ఆర్థిక ఇబ్బందులను సృష్టించవద్దు అని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు చరిత్రలోనే భ్రష్టు పట్టించే నిర్ణయాలను తీసుకోవడం కక్షపూరిత చర్యగా అభివర్ణిం చారు. విద్యార్థుల ఫోన్లకే ఇంటర్ హాల్ టికెట్లు అనాలోచిత చర్య అని అన్నారు. మనసున్న ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న విద్యాశాఖ అధికారులు తప్పకుండా ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా నోడల్ అధికారుల, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారుల కార్యాలయాలను పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా రానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్స్, అన్యువల్ ఎగ్జామ్స్ కేంద్రాల కోసం తమ సెంటర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని ఆ నిర్ణయాన్ని టిపిజేఎంఏ తీర్మానం చేసినదని ప్రభుత్వ అధికారులకు అల్టిమేటం తెలిపారు. అతి త్వరలోనే ప్రభుత్వ పెద్దలైన ముఖ్య మంత్రి, చీఫ్ సెక్రటరీ, గవర్నర్ లను కలిసి తమ ఆవేదనను, డిమాండ్లను రాతపూర్వకంగా అందిస్తామని వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగండ్ల రవికుమార్ తెలిపారు.

# శివుపల్లి వరమ్మ ఆదర్శనీయురాలు

**- యోగ్యులైన కొడుకులకు జన్మనిచ్చిన వరమ్మ -దరువు అంజన్న**

**- వరమ్మ సంఘ సేవ మరువలేనిది -మోహన్ బైరాగి**

**సూర్య ఎలిగెడు**



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామ నివాసి అయినా శివుపల్లి వరమ్మ, అకాల మరణం సమాజానికి తీరనిలోటని ప్రముఖ కవి గాయకులు ఓయూ జెఏసి నేత దరువు అంజన్న ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.వరమ్మ సమాజానికి ఇద్దరు గొప్ప కొడుకులను అందించిన ఖ్యాతి ఆమెకే దక్కుతుందని శివ పల్లి రాజేశం రాజకీయంగా సామాజికంగా ఎంతో సేవలందించిన వ్యక్తి అని ఆయన అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారని అదేవిధంగా చిన్న కొడుకు శ్రీనివాస్ ప్రభుత్వ ఉద్యోగిగా తన వృత్తిలో ప్రావీణ్యత సాధిస్తూ సమాజానికి సేవలందిస్తున్నారని తెలియజేశారు.ప్రముఖ కవి మోహన్ బైరాగి సంతాపం వ్యక్తం చేస్తూ వరమ్మ చేసిన సంఘ సేవ మరువలేనిదని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్రాంతి కళాబృందం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాచారి, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ నాయకులు అనిపెద్ది వేణుగోపాల్, శ్రీరాముల వేణుగోపాల్, ప్రముఖ సంఘ సేవకులు చిలుకూరి వీరాచారి, రాళ్ల బండి నరసింహాచారి, సంఘ సేవకులు సిరిగిరి రంగారావు, పాములపర్తి వేణు గోపాల్, చింతల రాజేశ్వర్, చెల్లోజు రాజు, పాలోజు చారి, సిలివేరి సత్యనారాయణ, విశ్వనాధుల కిషన్, రేవోజు ప్రవీణ్, కాంబోజి నవీన్ కుమార్, దుంపేట రవీందర్, ఊదారపు కనకాచారి పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పుర స్కరించుకుని గురు వారం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వ ర్యంలో ఆర్యవైశ్య భవన్ ముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి వాసవి మాత దేవాలయం ను శుభ్రపరిచారు. మున్సిపల్ కార్మికులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయ కులు కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, తొడుపునూరి రాజేంద్ర ప్రసాద్, కొముంవెల్లి శ్రీనివాస్, అల్లంకి లింగమూర్తి, పుల్లూరి రమేష్, రామిడి శ్రీనివాస్, పల్ల సురేష్లతో పాటు వాసవి క్లబ్, వాసవి క్వీన్స్ క్లబ్ మహిళలు యాంసాని రమాదేవి, జైశెటి సుమ, పల్లా సౌమ్య, పల్లా అలేఖ్య, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ

**సూర్య కొత్తపల్లి**

భారతదేశ గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి మహాత్మా గాంధీ అని కొత్తపెల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.

# మాష్టి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చిన్న స్వామి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ ఉప్పల ఫంక్షన్ లో గురువారం రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సభ్యులతో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. మొదటి సారిగా మాష్టి సంఘాన్ని ఏర్పాటు చేస్తూ కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నస్వామి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్, సారయ్య, స్వామి, సురేష్, రవి ఎన్నికయ్యారు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చిన్న స్వామి మాట్లాడుతూ మాష్టీ కుల హక్కుల సాధనకు సంఘం సభ్యుల సహకారంతో పోరాడుతామని హామీ ఇచ్చారు. సమావేశంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విషపురుగు కాటుతో పార్ట్ టైం స్లీపర్ మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట్ ప్రభుత్వ పాఠశాలలో పార్ట్ టైం స్లీపర్ బండి మదనయ్య విషపురుగు కాటుతో మృతిచెందినట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపారు. ఎస్సై వెంకటేష్ వివరాల ప్రకారం కిష్టంపేట్ ప్రభుత్వ పాఠశాలలో బండి మధునయ్య (60) గత కొన్ని రోజులుగా పార్ట్ టైం స్లీపర్గా పనిచేస్తు న్నాడు. ఈనెల 26న జెండా వందనం సందర్భంగా సాయంత్రం జెండాను విప్పి పాఠశాలలోని స్టోర్ రూమ్లో పెడుతుండగా విషపురుగు కాటుకు గురయ్యాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు మధునయ్యను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఈనెల 29న వరంగల్ ఎంజీఎంకు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మృతుడు బండి మదనయ్య కుమారుడు బండి సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాల్వ శ్రీరాం పూర్ ఎస్సై వెంకటేష్ వివరించారు.

# రోడ్డెక్కిన పత్తి రైతులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**





పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ వద్ద పత్తికి మద్దతు ధర ఇవ్వాలని రాజీవ్ రహదారిపై రైతు లు బైఠాయించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని ఆగ్రహించారు. వారం రోజులుగా ఉన్న ధరలు ఒకేసారి తగ్గడంతో వారు అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారిన రైతుల బాధలు తీరడం లేదని అన్నారు. రోడుపై వాహనాలు నిలిచిపోయాయి. సి ఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సి ఐ అనిల్ కుమార్, ఎస్సై లక్ష్మణరావులు రైతులకు సర్ది చెప్పి రోడ్డుపై వాహనాలు క్లియర్ చేశారు.

# పంచలోహ హనుమాన్ విగ్రహ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ హనుమాన్ దేవాలయంలో గురు వారం రాత్రి పంచలోహ హను మాన్ విగ్రహ పూజలు పంచలోహ ప్రారంభం అయ్యాయి. సెంటినరీ కాలనీకి చెందిన ఓసీపీ-2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్-రాజమణిలు ఈ విగ్రహాన్ని తయారు చేయించారు. పూజారులు సౌమిత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

# పంట పండితే కడుపు నిండినట్లు ఉంటుంది

**- మానేరు నదిపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తా - కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలి**
**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆరుగాలం కష్టపడే అన్నదాతల పంటలు సమృద్ధిగా పండి చేతికందుతే నాకు కడుపు నిండినట్లు ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కిష్టంపేట్ సమీపంలో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషితో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు మంజూరు చేయించానని అదే కాకుండా గతంలో



ఎప్పుడు లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.వెన్నంపల్లి గ్రామానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి 7 కోట్లు నిధులు మంజూరయ్యా యని పనులు ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు. శ్రీరాం పూర్ నుండి పోత్కపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 25 కోట్లు నిధులు మంజూరై పను లు జరుగుతున్నాయన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ని 30 పడకల ఆసుపత్రిగా పెంచడానికి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. మొట్లపల్లి, పెద్దరతుపల్లి సమీ పంలోని మానేరు నదిపై గుంటిమడుగు వద్ద చెక్ డ్యామ్ నిర్మాణానికి రాబోవు రోజుల్లో నిధులు మంజూరు చేయిస్తానన్నారు. పత్తిపాక రిజర్వాయ ర్ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతం చివరి భూము లకు సాగునీరు అందిస్తామని, అదేనా లక్ష్యం ధ్యేయమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు రామిడి తిరుపతిరెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాలింతలకు అవగాహనతోనే శిశు మరణాలను నివారించవచ్చు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పశువుల సంరక్షణ పోషణ పై బాలింతలకు అవగాహన కలిగించడం ద్వారానే శిశు మర ణాలను నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2024 ఏప్రిల్ నెల 1 నుండి ఇప్పటివరకు జరిగిన 104 చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్



ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివా రించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయ వలెనని, నెమ్మదిగా వెన్నుపై తట్టవలెనని, త్రేన్పు లు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్ట వలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడ వలెనని తెలిపారు. ప్రతి మహిళా ఆరోగ్య కార్య కర్త, ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణా లను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్ర మంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జన రల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్, మోహన్ రావు ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలం లోని వైద్యాధికారులు,హెల్త్ ఎడ్యుకేటర్స్, కటుకం భూమేశ్వర్,తరాల శంకర్, డిఎస్ఓ తిరుపతి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశమైన ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తో గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మున్సిప ల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా సమా వేశమై అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారులు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టి.యు.ఎఫ్.ఐ.డి.సి.) నిధుల తో చేపట్టిన నగర అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నగరంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి



పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి పూర్తిస్థాయిలో వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొను గోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లను పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశు ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని, రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకో వాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవా లని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని చెప్పారు. అనంతరం ప్రత్యేక అధికారి శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసోర్స్ సెంటర్, మేడిపల్లి డంప్ యార్డ్‌ను పరిశీలించారు. ఇంకా ఈ సమావే శంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ, అసి స్టెంట్ కమిషనర్ రామలింగం, ఎస్ఈ శివానం దం, ఈఈ రామన్ తదితలతో పాటు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరి ష్కరించాలని జెడిఎస్ (ఎస్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు వివిధ రూపాల్లో వారి నిరసనలను ప్రభుత్వానికి తెలియజేస్తున్నందున వారికి జేడీఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జర్నలిస్టుల సమ స్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఇంకెవరైనా అర్హులైన జర్నలిస్టులకు నివేషణ స్థలాలు లేకపోతే నివేశన స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిం చాలని ఆయన కోరారు.

# మహాశివరాత్రికి ముమ్మర ఏర్పాట్లు

**సూర్య వేములవాడ**





వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే మహా శివరాత్రి జాతరకు ఆలయ ఈవో వినోద్ రెడ్డి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. గురు వారం ఉదయం ఆలయ పార్కింగ్ స్థలాన్ని బ్లేడ్ ట్రాక్టర్ల సహాయంతో చదును చేస్తున్నారు.ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి గుడిలో మహా శివరాత్రి జాతర జరుగుతున్న విషయం మనందరికీ తెలిసిందే. అధిక భక్తులు రానున్న తరుణంలో అన్ని ఏర్పాట్లు పక్కగా చేస్తున్నారు. అనునిత్యం ఈవో కె.వినోద్ రెడ్డి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఆలయ గోపురాలు, గోడలకు పెయింటింగ్స్ పూర్తి కావస్తున్నాయి.సీసీ కెమెరాలు, స్మార్ట్ టీవీలు,త్రాగు నీరు,లైటింగ్ సిస్టమ్స్, క్యూ లైన్లు వద్ద ఫ్యాన్స్ మరమత్తులు చేపిస్తున్నారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తు న్నారు.మహాశివరాత్రి జాతర పర్వదినం నేపథ్యంలో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ సుందరీకరిస్తున్నారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా సామాన్య భక్తులకు సైతం శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. సామాన్య భక్తుల సౌకర్యం క్యూలైన్లలో నూతన ఫ్యాన్స్ సైతం ఏర్పాటు చేస్తున్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ కార్మికులసేవ అనిర్వచనీయం

**- నగర మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి-హరి శంకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నగరములోని 37వ డివిజన్ మీకోసం కార్యాలయంలో డివిజన్లో పనిచేసే మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను వారుఘనంగా సన్మానించారు. శాలువా కప్పి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయ ర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు డివిజన్లో ఒకరోజు సేవలను నిలిపివేస్తే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదు ర్కొంటారని, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజలకు సేవచేయటంలో పారిశుద్ధ కార్మికుల ముందు ఉంటారని వారన్నారు.అదేవిధంగా డివిజన్ ప్రజలు కట్టే పనులతోనే మున్సి పల్ కార్మికులకు జీతభత్యాలు చెల్లించబడతా యని కార్మికులకు తెలిపారు. డివిజన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు టలో ఎల్లప్పుడు ముందుండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దంపతులతో పాటు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, జవాన్ సాయిరి సంజీవ్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ డివిజన్ ఆటోనగర్‌లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**- మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగర పాలక సంస్థ 9వ డివిజన్ ఆటోనగర్‌లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్, స్థాని క ప్రజలు గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్నిళ్లుగా ఆటోనగర్కు వెళ్లడానికి స్థానిక ప్రజలు ఉపయోగిస్తున్న రహదా రిని మూసి వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయంపై లోగడ 12రోజుల క్రితం విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్తే టౌన్ ప్లానింగ్ అధికారులను పంపి రహదారిని యథావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ రహదారి స్థలం వద్ద అడ్డుగా అక్రమ కట్టడం కోసం ఆ ప్రాంతంలో వేసిన ఇసుక సిమెంట్ బ్రిక్స్‌తో ప్రజలు రాకపోకలు కొనసా గించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే రహదారికి అడ్డుగా ఉన్న నిర్మాణ సామాగ్రిని తొలగించడానికి చర్యలు తీసుకొని, యథావిధిగా రహదారిని కొనసాగించే చర్యలు చేపట్టాలని కమిషనర్‌కి వారు విజ్ఞప్తి చేశా రు. అలాగే రహదారిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని మాసం గణేష్ ఈ సందర్భంగా కోరారు.

# మహాత్మా గాంధీ ఆలోచన విధానం ముందుకు తీసుకెళ్దాం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ:**



వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాప్రభుత్వ విప్ మాట్లాడుతూమహాత్మా గాంధీ ఆలోచన విధానం ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు, వారి అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారని, అనేక మంది స్వాతంత్ర సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు.ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, గతంలో పెండింగ్లో ఉన్న 3000 పై చీలుకు దరఖాస్తులకు శాశ్వత పరిష్కారానికి కృషి చేశామన్నారు.ప్రజలు విడివిగా ఉత్తరాలు రాస్తే మళ్లీ ఎందుకు రాయడం అని దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని, ప్రజలు గ్రామపంచాయతీలో కూర్చొని నాకు వారి సమస్యలను పరిష్కరించవలసిందిగా ఉత్తరాలు రాస్తే దానిని కూడా కొందరు తప్పుగా చిత్రీకరించారన్నారు .గ్రామ ప్రజలు ఊరి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీలో కూర్చుంటే దాని పై కూడా విమర్శ చేస్తున్నారని, ముంపు గ్రామాల ప్రజలను పది సంవత్సరాలుగా పట్టించుకోని వారు వారి పత్రికల్లో మమ్మల్ని విమర్శించే కార్యక్రమం చేపట్టారని, వాళ్ళ ఇంటి పత్రికలో సమాధానం చెప్పాలని పెద్ద పెద్దగా రాస్తే దానికి సూటిగా సమాధానం చెప్పానని పేర్కొన్నారు.ఇటీవల అర్బన్ మండల పరిధిలో పలు సిసి రోడ్ల నిర్మాణానికి ఇంచుమించు రెండు కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని, చీర్లవంచ గ్రామంలో మంచినీటి ఇబ్బంది ఉంటే బోర్లు వేపియడం, తెట్టకుంట గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.దశాబ్ద కాలంగా వెనుకబడిన వేములవాడను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నానని, మారుపాక కామన్ నుండి సుద్దాల పల్లీమక్త మర్తన్నపేట రోడ్డు గత పాలకులు పట్టించుకోక పోతే 1 కోటి 50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు.మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి 10 సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తే గత పాలకులు చేయకపోవడంతో ఏడు కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని, మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు తేవడం జరిగిందన్నారు.వేములవాడ పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.రెండవ దశలో మిగిలిపోయిన వారికి కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

# పాఠశాల స్థాయి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి - తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయం సందర్శన

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా గురువారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విద్యార్థులకు అనుభవ పూర్వక శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్, ఫుట్ పాత్ లు, స్పీడ్ బ్రేకర్స్, నో ఎంట్రీ, వన్ వే నీ గురించి వివరించే చిత్రాలు ఏర్పాటు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులను బ్యాచ్ ల వారీగా ఈ పార్కు కు తీసుకొచ్చి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉచితంగా ఇక్కడకు తీసుకురావాలన్నారు.దీంతో రోడు పై ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో విద్యార్థులకు తెలుస్తుందన్నారు. ఈ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ అవగాహన పార్కులో తెలుసుకున్న విషయాలను ఆచరించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాధాన్యతను ఇళ్లకు వెళ్లి తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మండలాల్లోని ప్రతి పాఠశాల విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల విద్యార్థులను ఇక్కడకు తీసుకొస్తే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నుంచి బస్సులో తీసుకొచ్చి.. మళ్లీ బస్సులో నే వారి పాఠశాల వద్ద దించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీటీసీ పురుషోత్తం, డీటీఓ చక్రవర్తి శ్రీకాంత్, డీఈఓ జనార్ధన్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, ఎంవీఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసన అనంతరం అస్వస్థకు గురైన జర్నలిస్టు

**సూర్య, హుజురాబాద్**



మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసనలో భాగంగా గురువారం రాస్తారోకో నిర్వహించిన అనంతరం సీనియర్ జర్నలిస్ట్ కోరం సుధాకర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనని హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో కన్వీనర్ కాయిత రాములు మాట్లాడుతూ జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అనుమతిని ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. గతంలో కూడా ఇళ్ల స్థలాలు విషయంలో మనోవేదన చెంది ఇద్దరు జర్నలిస్టులు గుండెపోటుతో మరణించారని అన్నారు. నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నంబి భరణి కుమార్, మక్సుద్, శ్రీనివాస్, చిట్టంపల్లి సృజన్, సత్యరాజ్, పరాంకుశం కిరణ్ కుమార్, కేదాసీ శ్రీధర్, పబ్బ తిరుపతి, సతీష్, ఎడ్ల కుమార్, మాచర్ల రాజు, స్వామి, పోతరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## -జీజీహెచ్‌పై సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జీజీహెచ్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సమావేశం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిర్వహించారుపిడియాట్రిక్ వార్డు, పోస్టు ఆపరేటివ్ వార్డు, ఓటీ వెనుక వైపున గల లీకేజిలు, ఎస్.ఎన్.సీ.యూలో సీలింగ్ మరమ్మతులు, సూపరింటెండెంట్ ఛాంబర్ ప్రక్కన గల రూమ్లలో పైకప్పు మరమ్మత్తు, ఓ.పి గేట్ - 1 ముందు నుండి ఎమర్జెన్సీ వార్డు వరకు గల ఖాళీస్థలంను ద్విచక్ర వాహనాల పార్కింగ్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, అత్యవసర పేషెంట్లను మెరుగైన చికిత్సల కొరకు జీజీహెచ్ నుంచి ఉస్మానియా / గాంధీ ఆసుపత్రికి తరలింపు కొరకు అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాటు అంశాలపై చర్చించారు. క్లీనింగ్, ఇతర పనులు సంబంధిత శాఖల అధికారులతో చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య అధికారి రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహనీయుడు మహాత్ముడు.

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత "మహాత్మా గాంధీ "అని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో కలెక్టరేట్ అన్ని శాఖల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాటు అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, గౌతమ్ రెడ్డి కలసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్, అన్ని శాఖల అధికారులు,సిబ్బంది ,పాల్గొన్నారు.

# పట్టాదారు పాసుబుక్ కలిగి ఉన్న ప్రతి రైతు బ్యాంక్ ఖాతాలో డిబిటి విధానంలో రైతు భరోసా

## - ఏవో గణేష్

**సూర్య, వీణవంక**

యాసంగి 2024 - 25 కి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పంట పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ. 6000 చొప్పున పట్టాపాసుబుక్ ఉన్నా ప్రతి రైతుకు వారి బ్యాంకు ఖాతాల్లో డీబీటీ విధానంలో జమ చేయడం జరుగుతుందని ఏవో గణేష్ తెలిపారు. రైతు భరోసాలో నమోదు చేసుకోవటానికి 31.01.2025 చివరి తేదీ అని ఆయన తెలిపారు. గత సంవత్సర కాలంలో కొత్తగా భూమి పట్టాపాస్ బుక్ పొందిన రైతులు తమ యొక్క పట్టాపాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ నంబర్ జిరాక్స్ కాపీలతో సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతు వేదికల్లో అందజేయాలని సూచించారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

**సూర్య, చొప్పదండి**



తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గుమ్లాపూర్ గ్రామానికి చెందిన పెరుమండ్ల శ్రీనివాస్ (40) గీత కార్మిక వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం కళ్ళు తీసేందుకు తాటి చెట్టు పైకి ఎక్కిన శ్రీనివాస్ అకస్మాత్తుగా పై నుండి జారి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు గమనించి తీవ్ర గాయాలతో ఉన్న శ్రీనివాస్ ను కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ప్రభుత్వం ఆదుకోవాలని గుమ్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల రాజా గౌడ్ తెలిపారు.

# సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**



దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇంచార్జీ వి. ప్రణవ్ బాబుల ఫ్లెక్సీలకు గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల బాధలు తీర్చడం కోసం ప్రణవ్ బాబు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని, మంత్రి పొన్నం ప్రభాకర్ భట్టి విక్రమార్క ల కృషితో నిధులు విడుదల అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం, నగదు పంపిణీ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ తో పాటు నగదు అందజేశారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరీ ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి గురువారం పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పుల్లూరి ఓదెలు కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు 2500 నగదును అందించారు.అదే విధంగా గ్రామానికి చెందిన పింగిలి శ్రీకాంత్ కూతురు లక్కీ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన బిక్షపతి యాదవ్, బండారి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం.. నిబద్ధత..... ఏపీఆర్ఓ వీరాంజనేయులు

## - సేవలు అత్యుత్తమం.. - నేడు ఉద్యోగ విరమణ.. - 34 ఏళ్ల పాటు వివిధ జిల్లాలో ఉద్యోగ బాధ్యతలు..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంకితభావం.. నిబద్ధత.. విధుల నిర్వహణలో అత్యుత్తమంగా సేవలు.. 34 ఏళ్ల పాటు వివిధ జిల్లాల్లో ఉద్యోగ బాధ్యతల నిర్వహణ.. ఎక్కడ పనిచేసినా తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర కనపరిచాడు. సౌమ్యునిగా పేరు పొందారు. విధుల నిర్వహణలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని తట్టుకుంటూ ముందుకెళ్లాడు.. ఆయనే కరీంనగర్ లోని సమాచార, పౌరసంబంధాల శాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏపీఆర్వోగా పనిచేస్తున్న మార్క వీరాంజనేయులు. 34 సంవత్సరాలు పాటు వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. జనవరి 31వ తేదీ శుక్రవారం రోజున ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు.

వీరాంజనేయులు సమాజసేవయే ఊపిరిగా ప్రజా హితమే లక్ష్యంగా విధులు నిర్వర్తించారు. తన ఉద్యోగ జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని వాటి తట్టుకుంటూ ముందుకు సాగారు. నీతి, నిజాయితీగా వ్యవహరిస్తూ పారదర్శకంగా బాధ్యతలు నిర్వహించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో పనిచేయడం తనకు సంతృప్తినిచ్చిందని వీరాంజనేయులు పేర్కొంటున్నారు. ఈ శాఖ ద్వారా అధికారులకు ప్రజల మధ్యన పనిచేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చారు. సామాజిక సేవలోనే ఎక్కువ సంతృప్తి పొందానన్నారు. పదవీ విరమణ అనంతరం తన శేషజీవితాన్ని ప్రజాహిత సేవకే అంకితం చేస్తానన్నారు. మార్క వెంకటమ్మ-యాకయ్య దంపతులకు 1964 జనవరి 26న జన్మించిన వీరాంజనేయులు బి.ఏ, బిఎల్ఎస్సీ, బిసీజే, 1991 జూన్ 7న నాల్గవ శ్రేణి ఉద్యోగిగా మహబూబాబాద్ లోని డివిజనల్ పౌరసంబంధాల అధికారి కార్యాలయంలోఉద్యోగ బాధ్యతలు స్వీకరించి సమాచార శాఖలో అంచెలంచెలుగా ఎదగడమే కాకుండా ఆ శాఖకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించారు. అత్యుత్తమంగా పనిచేసినందుకు అధికారులు ప్రజాప్రతినిధులు



ప్రశంసా పత్రాలు అవార్డులు అందుకున్నారు. తన అత్యుత్తమ సేవలకుగాను జిల్లా కలెక్టర్లు మంత్రుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందడం విశేషంగా చెప్పుకోవచ్చు. 2005 జూలై 5న టైపిస్టుగా పదోన్నతి పొంది డివిజనల్ పౌరసంబంధాల అధికారి కార్యాలయం వరంగల్లో బాధ్యతలు నిర్వర్తించారు. 2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాలు ఏర్పడిన సందర్భంగా టైపిస్టుగా డీపీఆర్వో కార్యాలయం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు కేటాయించారు.



2021 జనవరి 30న సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి పొంది హైదరాబాద్ లోని ఉప- కార్యనిర్వహక సమాచార ఇంజనీర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అనంతరం 317 జీవో ప్రకారం రాజన్న సిరిసిల్ల 3వ జోన్ పరిధిలోని సహాయ సంచాలకులు సిద్దిపేట కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్ గా కేటాయించారు. అక్కడ కొద్దిరోజుల పాటు పనిచేశారు. 2023 జూలై 31న సహాయ పౌరసంబంధాల అధికారిగా పదోన్నతిపై కరీంనగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఇక్కడే జనవరి 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. విధి నిర్వహణలో భాగంగా మహబూబాబాద్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లో వీరాంజనేయులు అత్యుత్తమ సేవలందించారు. ప్రస్తుతం హనుమకొండలో ఉంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మె, ఉద్యమం సాగుతున్న రోజుల్లో కీలకంగా వ్యవహరించారు.



# నాగంపేట జిపిలో విచారణ చేపట్టిన డిఎల్పిఓ పాత శ్రీనివాస్

**సూర్య, జమ్మికుంట రూరల్:**



గ్రామపంచాయతీలో అవకతవకులు జరిగాయనే ఫిర్యాదు పై గురువారం జిపి కార్యాలయంలో డిఎల్పిఓ పాత శ్రీనివాస్ విచారణ చేపట్టారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామపంచాయతీ లో అవకతవకలు, అవినీతి జరిగాయని 23 డిసెంబర్ 2024 నిజామాబాద్ జిల్లాకు చెందిన నాగేశ్వరరావు సమాచార హక్కు (ఆర్టిఐ) ద్వారా దరఖాస్తు చేశారు. ఇచ్చిన సంవత్సరంలో ప్రస్తుతం పని చేస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శి అంకూష్ కు బదులు పాత కార్యదర్శి అయినా ఇల్లందుల శ్రీనివాస్ పేరుతో సమాచారము ఇచ్చారు. ప్రస్తుతం పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి కి బదులు పాత కార్యదర్శి పేరుతో ఎందుకు ఇచ్చారంటూ కరీంనగర్ కలెక్టరేట్ లో జరిగిన కట్టుకోజ్వల శ్రీనివాస్ చారి ఫిర్యాదు చేశారు. దీంతో ఈనెల 30న విచారణకు రావాలని ఫిర్యాదుదారునికి, కార్యదర్శి, మాజీ సర్పంచ్ కు నోటీసులు జారీ చేసినట్లు డిఎల్పిఓ తెలిపారు. కానీ ఫిర్యాదు దారుడు విచారణకు హాజరు కాలేదు. పలు అకౌంట్స్, రికార్డులను పరిశీలించారు. ఆడిట్ చేసినటువంటి పేపర్లు, అకౌంట్ కు సంబంధించిన రిజిస్టర్లు డిఎల్పిఓ స్వాధీన పరుచుకున్నారు. నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తానని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి అంకుష్ మాట్లాడుతూ అప్పటి వరకు నాకు చార్జ్ ఇవ్వలేదని, కాబట్టి ఆర్టిఐ సమాచారం పేపర్లపై పాత పంచాయతీ సెక్రెటరీ ఇల్లందుల శ్రీనివాస్ సంతకం చేశారని డిఎల్పిఓ కు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అంకుష్, పాత కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ చందుపట్ల స్వాతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 13 ఎంపిటిసి స్థానాల లిస్ట్ పబ్లిష్ చేసిన ఎంపీడీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోనీ 13 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన లిస్ట్ ను గురువారం ఎంపిడివో బద్రి శైలజ రాణి కార్యాలయంలో పబ్లిష్ చేయడం జరిగింది. ప్రస్తుతం రామగిరి మండలం లో 12 ఎంపిటిసి స్థానాలు రత్నాపూర్, బేగంపేట, పన్నూరు-1,2,3, నాగేపల్లి, లద్నాపూర్, రామయ్యపల్లి, కలవచర్ల, పెద్దంపేట, జల్లారం, సుందిళ్ల ఉండగా ప్రస్తుతం వెంకట్రావుపల్లి ఎంపీటీసీ స్థానం అదనంగా పెరిగింది. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే శుక్రవారం లోపు తెలపాలని కోరారు.

# నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం లోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన అటుకపురం చందు కూతురు వైష్ణవికి ఇటీవల గొంతు ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం అనవేణ వేణు ద్వారా సమాచారం అందుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యులను వారి ఇంటికి పంపి ఈ నిరుపేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ సంస్థ సహకారంతో 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే వారి కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకుని అన్ని విధాల అండగా ఉంటానని ఫౌండర్ వెంకటస్వామి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, గుంజపడుగు నవీన్, కన్నూరి నగేష్, దండే తిరుపతి, చిప్పకుర్తి శ్రావణ్, కుక్క ప్రసాద్ తో పాటు పెంచికల్ పేట కు చెందిన అనవేణ వేణు, గడ్డం నగేష్, కుంభం రవి, అనవేన మనోహర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యచంద్రులు న్నంతవరకు జాతి మరువని మహనేతమహాత్మా గాంధీ

## - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



సూర్యచంద్రులు ఉన్నంత వరకు జాతి మరువని మహానేత మహాత్మగాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పూజ్య బాపూజీ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మహాత్ముడికి ఘన నివాళులు అర్పించారుఅహింస సత్యం మార్గాన్ని ఆయుధం గా చేసి బ్రిటిష్ వారినుండి దేశానికి స్వతంత్ర ము తెచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,కొంత%శీ% రాజాం,ఉపాధ్యక్షులు నయీమ్ ,మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కిష్టగౌడ్, లక్ష్మి నారాయణ, మేకల నర్సయ్య ,నే మురిభూమయ్య,పసుల కృష్ణ ప్రసాద్ ,అయిండ్ల గణేష్, న్యామతాబాద్ రాకేష్, తునికి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కృషి ఫలితంగాగత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి దళిత బంధు రెండో విడత నిధుల విడుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చేసిన సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణవ్ బాబుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. దళిత బంధు మంజూరుకు సానుకూల నిర్ణయం తీసుకున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం దళిత సామాజికవర్గం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, మారెపల్లి ప్రశాంత్, గంగారం మహేష్., గూడెపు ఓదెలు, సరికొమ్ముల సదానందం, భోగం సాయి, రేణిగుంట్ల రవీందర్, కనుమల్ల రవి, కుమారస్వామి, భోగం చిరంజీవి, మారేపల్లి వంశీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ నియమ, నిబంధనలపై భారీ ర్యాలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి 3వ, 4వ, 5వ తరగతుల విద్యార్థిని, విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బైక్ పై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ తప్పని సరిగా వాడాలని, రోడ్డు పై వెళ్ళే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించి స్థానిక పోలీస్ వారికి సహకరించాలని విద్యార్థిని, విద్యార్థులు పాటల ద్వారా, నృత్యాల ద్వారా తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి 5వ తరగతి చెందిన రిశ్విక్ అనే అబ్బాయి యమ ధర్మరాజు వేషం లో ఆకట్టుకున్నాడు. హెల్మెట్ లేకుండా వచ్చే ప్రయాణికులను యమ ధర్మరాజు "నిన్ను నరకానికి తీసుకెళ్తా మానవ" అనే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి రామగిరి ఎస్సై పెట్టం చంద్ర కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను కృష్ణవేణి విద్యార్థులు చాలా బాగా వివరించారని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయుటలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందు వరుసలో వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు అనీల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కి వినతి పత్రం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ సూచనల మేరకు గాంధీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం అబద్ధాలను ప్రచారం చేసి నెరవేరని హామీలను నెరవేరుస్తామని చెప్పి 420 హామీలు, ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తూ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో హామీలను నెరవేరుస్తానని చెప్పి నేటికీ 420 రోజులు అయినప్పటికీ హామీలను పూర్తి చేయని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చేతగాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించుమని గాంధీకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక గ్రామ మాజీ సర్పంచ్ ఆవాల గిరి, ఉప సర్పంచ్ రాజకుమార్, గ్రామ అధ్యక్షులు భూమయ్య, కాసర్ల సుధాకర్, మెడగొని శ్రీనివాస్, గట్టు మధు, మొగిలి, రాజు, రాపర్తి శ్రీను, బిఆర్ఎస్వి నియోజకవర్గ సీనియర్ నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్, రాపర్తి అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.. 1 కోటి 15 లక్షలు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో గురువారం 70 రోజుల గాను హుండీ లెక్కింపు చేపట్టారు నగదు రూ.1 కోటి 15 లక్షల 93 వేల 291 బంగారం 55 గ్రాములు వెండి మూడు కిలోల విదేశీ కరెన్సీ నోట్లు 61 భక్తులు సమర్పించుకున్నారని ఆలయ ఈవో డి కృష్ణ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ అంజయ్య సూపరింటెండెంట్ చంద్రశేఖర్ సునీల్ కుమార్ హరి హరినాథ్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు